## క్లుప్తంగా

### ఎమ్మెల్యేను కలిసిన సీఐ



ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐ జి వేణు

ఆత్మకూరు: ఆత్మకూరు సీఐ జి.వేణు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ఎమ్మెల్యే ఇంటి వద్ద కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. మార్చి నెలలో ఆత్మకూరు సీఐగా పని చేస్తున్న నాగేశ్వరరావు గుండెపోటుతో హఠాణ్మరణం చెందడంతో ఆయన స్థానంలో సంగం సీఐ రవినాయక్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఏసీబీలో సీఐగా విధులు నిర్వహిస్తున్న జి వేణు ఆత్మకూరు సీఐగా బదిలీపై వచ్చారు.

### ఎమ్మెల్యేను కలిసిన నూతన చైర్మన్లు



ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని సత్కరిస్తున్న నూతన సొసైటీ చైర్మన్లు

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్‌రెడ్డి, బట్టేపాడు పీఏసీఎస్ చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తమను చైర్మన్‌గా ఎంపిక చేయడంపై ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, బోయలచిరివెళ్ల సర్పంచ్ బొలిగర్ల వెంకటేశ్వర్లు, నాయకులు గడ్డం శ్రీనివాసులు రెడ్డి, దగ్గుమాటి మాధవరెడ్డి, సానా శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వలంటీర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

చేజర్ల: మండలంలోని వివిధ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్.కరిముల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగులవెలటూరు జనరల్-1, ఏటూరు బీసీ జనరల్-1 తూర్పుపల్లి జనరల్-2 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. అభ్యర్థులు 10వ తరగతి పాసై 18-35 ఏళ్ల లోపు ఉండాలన్నారు హెచ్‌టీటీపీఎస్:// గ్రామసచివాలయం.ఏపీ.జీఓవీ.ఇన్/ జీఏస్‌డబ్ల్యూఎస్/హోమ్/మెయిన్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఉదయగిరి: మండలంలోని దాసరపల్లి, జి.చెరువుపల్లి పంచాయతీల్లో ఖాళీగా ఉన్న వలంటీరు పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ మల్లికార్జునరావు తెలిపారు. అభ్యర్థులు శుక్రవారంలోగా దరఖాస్తులు అందజేయాలని కోరారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని వివిధ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న ఆరు వలంటీరు పోస్టులకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. మహిమలూరులో 2, కరటంపాడు, ఆరవీడు, బట్టేపాడు, బండారుపల్లిలో ఒక్కొక్కటి చొప్పున ఖాళీలు ఉన్నాయన్నారు. ఈ నెల 4వ తేదీలోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని, ఇంటర్వ్యూల్లో ఎంపికైన వారు ఈ నెల 9 నుంచి విధుల్లో చేరాల్సి ఉంటుందని తెలిపారు.

### మాస్టర్ ప్లాన్‌పై సూచనలు, అభ్యంతరాలు తెలపండి



మున్సిపాలిటీ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ మ్యాప్

ఆత్మకూరు: డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సూచనల మేరకు ఆత్మకూరు మున్సిపాలిటీ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ తయారు చేసింది. దీనిపై సూచనలు, అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. 15 రోజుల్లోగా నుడా కార్యాలయం నెల్లూరులో గానీ, ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో, ఆ ప్రాంత సచివాలయంలో లిఖిత పూర్వకంగా తెలియజేయాలని ఆయన కోరారు.

### దర్గాలో ఏర్పాట్లు భేష్



అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలోని హజరత్ నాయబ్ రసూల్ దర్గాకు వచ్చిన భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రశంసించారు. బుధవారం నెల్లూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఎస్‌పేట దర్గా ఈఓ హుస్సేన్, వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు షబ్బీర్ అహ్మద్, జీలానీబాషా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ముందుగా సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లపై చర్చించి సూచనలు ఇవ్వడంతో ప్రశాంతంగా నిర్వహించామని తెలిపారు.

# ఇంటికే పింఛన్.. కష్టం తీర్చేన్

గతంలో పింఛన్ పొందాలంటే గగనంగా ఉండేది. పింఛన్ మంజూరు కావాలన్నా.. కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేని పరిస్థితి. ఒక వేళ పింఛన్ వచ్చిన తీసుకునేందుకు నరకం. ఇప్పుడా పరిస్థితి మారింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించిన వలంటీర్ల సైన్యం తెల్లారేసరికి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ ఇచ్చి అభాగ్యుల కష్టాలు తీరుస్తున్నారు. – సాక్షి, నెట్ వర్క్



బట్టేపాడు ఎస్టీకాలనీలో రాగి పెద్ద పెంచలయ్యకు పింఛన్ పంపిణీ చేస్తున్న వలంటీరు శ్రావణి



నెల్లూరులోని పెద్దాసుపత్రిలో చికిత్స పొందుతున్న కావలి పట్టణం 36 వార్డులోని గిరిజన కాలనీకి చెందిన వృద్ధుడు మబ్బు కొండయ్యకు ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ జయంపు లక్ష్మీప్రసన్న



కలిగిరి కొత్తూరులో అవుల చిన పెంచలరెడ్డికు వృద్ధాప్య పింఛన్ నగదు పంపిణీ చేస్తున్న వలంటీర్ అరుణ

### 89.87 శాతం పింఛన్ల పంపిణీ

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు మండలంలోని 11 సచివాలయాల్లో బుధవారం రెండో రోజుకు వలంటీర్లు 89.87 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు. మొత్తం 4,873 పింఛన్లకు 4,380 మందికి రూ.1,21,23,500 నగదును లబ్ధిదారులకు అందజేశారు.



చేజర్ల మండలం పెరుమాళ్లపాడు సచివాలయ పరిధి పుట్టుపలికి చెందిన సయ్యద్ ఖాజాబీకి ఉదయాన్నే ఇంటివద్దనే పింఛన్ అందజేస్తున్న వలంటీర్ యల్లంటి బ్రహ్మయ్య



వరికుంటపాడు మండలం నారసింహాపురంలో దివ్యాంగురాలు సుబ్బమ్మకు ఇంటివద్దకే వెళ్లి పింఛను పంపిణీ చేస్తున్న వలంటీరు బొమ్ము తనూజా



దుత్తలూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన దివ్యాంగుడు మెట్టెం శివకు ఇంటి వద్దనే పింఛను అందజేస్తున్న వలంటీరు అయివారయ్య



మర్రిపాడు మండలం రామానాయుడుపల్లిలో దివ్యాంగుడు మన్నెం వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి పింఛన్ అందజేస్తున్న వలంటీరు మాధవ



కలిగిరి మసీదు వీధిలో సయ్యద్ చాంద్‌బేగంకు ఇంటి వద్దనే వితంతు పింఛన్ నగదు పంపిణీ చేస్తున్న వలంటీర్ జకీరా

# ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు

- ఉదయగిరి సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు
- ఉదయగిరి సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంటేరు



కమ్మవారిపాలెంలో లబ్ధిదారులకు బుక్‌లెట్‌లను అందిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, ఇతర నాయకులు, అధికారులు

జలదంకి: అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, ఆయన స్ఫూర్తితో ఉదయగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. మండలంలోని కమ్మవారిపాళెం పంచాయతీలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చేవూరు జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ తమ్మినేని సతీష్‌బాబు ఆధ్వర్యంలో ప్రజలు రాజగోపాల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలకు ఘన స్వాగతం పలికారు. స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారుల సమక్షంలో నేరుగా లబ్ధిదారులతో మమేకమయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో వివరిస్తూ బుక్‌లెట్లను అందించారు. గ్రామంలో రైతులు, మహిళలతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల్లో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ఎక్కడకు వెళ్లినా ప్రజల నుంచి వస్తున్న స్పందనే దీనికి నిదర్శనమన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అవినీతికి తావు లేకుండా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గతంలో సంక్షేమ పథకాలు రావాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే వారని, జన్మభూమి కమిటీలకు లంచం ఇస్తే కానీ పనులు జరిగేవి కావని గుర్తు చేశారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక సచివాలయం, వలంటీర్ వ్యవస్థల ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వంటేరు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లకుండా సొంత గ్రామంలోనే దాదాపు 500 రకాల సేవలను పొందుతున్నట్లు తెలిపారు. ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు, పంట నష్ట పరిహారాలు, ఇన్‌పుట్ సబ్సిడీలు అందుతున్నట్లు వివరించారు. అర్హులందరికీ కూడు, గూడు, విద్య, వైద్యం, తాగునీరు, కనీస వసతులు కల్పించి ఆదుకుంటుంటే చంద్రబాబు, దత్తపుత్రుడు, ఎల్లో మీడియా కోర్టులకు వెళ్లి అభివృద్ధికి అవరోధకులుగా మారారని విమర్శించారు. కోవిడ్ కష్ట కాలంలో ప్రజలు ఇళ్లకే పరిమితమైనప్పటికీ సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి ఆదుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, జెడ్పీటీసీ మేదరమెట్ల శివలీల, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, సచివాలయాల కన్వీనర్ ఇందిరమ్మ, నాయకులు గుర్రం జగ్గయ్య, గండు కృష్ణారెడ్డి, బొడిమండ్ల కృష్ణారెడ్డి, గుర్రం ధనుష్, దామెర్ల దేవదాస్ గుమ్మడి రమేష్, ఆలూరు నరసారెడ్డి, ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, సురె వెంకటశేషారెడ్డి, వంటేరు లక్ష్మీ నరసారెడ్డి, పసుపులేటి ప్రసాద్, వర్ధినేని మురళీ, పులిమి బాబుల్‌రెడ్డి, వేలమూరి శ్రీధర్‌రెడ్డి, వట్టికాల బాలయ్య, ఎంపీడీఓ శ్రీధర్‌బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీల పక్షపాతి సీఎం జగనన్న



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

సంగం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మైనార్టీలకు సంక్షేమ పథకాలను అందిస్తూ పక్షపాతిగా నిలుస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. బుధవారం సంగంకు చెందిన పలువురు మైనార్టీలు స్థానిక వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత కంటాబత్తిన రఘునాథ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సత్కరించారు. సంగంలో షాదీ మంజిల్ ఏర్పాటు చేయాలని కోరడంతో తప్పక ఏర్పాటు చేయిస్తానని, ఆయా శాఖల అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు సిద్ధం చేయిస్తానని హామీ ఇచ్చారు.

# సంక్షేమ పథకాల సారథి జగనన్న



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

అల్లూరు: సంక్షేమ పథకాల సారథిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఇస్కపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వనికి అండగా నిలవాలన్నారు. జగనన్నకు ప్రజల మద్దతు ఉందన్నారు. తమపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల రూపంలో రాక్షస పాలన చేశారన్నారు. రేషన్‌కార్డు కావాలన్న, పింఛన్ కావాలన్న, ఇంకే ఇతర పనుల కావాలన్న జన్మభూమి కమిటీలు టీడీపీ వాళ్లకే కట్టబెట్టారని గుర్తు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కుల, మత పార్టీలకతీతంగా అర్హులకు ఇంటి వద్దకే వలంటీర్లు వచ్చి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలు వంద శాతం సంతృప్తికరంగా ఉన్నారన్నారు. ఇంటింటికీ వెళ్లిన సమయంలో వచ్చే సమస్యలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎంపీపీ శశిరేఖ, జెడ్పీటీసీ వేణమ్మ, వైస్ ఎంపీపీ కొండూరు వాసు, ఎంపీడీఓ శ్రీదేవి, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్, కోడూరు సాధిక్‌రెడ్డి, షేక్ ఉస్మాన్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, కొండూరు శ్రీనివాసులు, వెంకయ్య, బీద మహీధర్, మేడా శ్రీనివాసులరెడ్డి, తాండ్రమల్లి, చెంతాటి కరుణాకర్, కాపులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంపూర్ణ పోషణ పంపిణీ



ఉలవపాళ్లలో టేక్‌హోం రేషన్ అందజేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



చేజర్లలో టేక్‌హోం రేషన్ అందజేస్తున్న ఎంపీపీ



గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్న అధికారులు

బిట్రగుంట: బోగోలు మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ, టేక్ హోం రేషన్ కార్యక్రమాన్ని బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు గర్భిణులు, బాలింతలకు పోషకాహారం కిట్లు పంపిణీ చేశారు. బోగోలు ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన గర్భిణులకు టేక్ హోం రేషన్ కిట్లు పంపిణీ చేశారు. మూడు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, 500 గ్రాముల వంట నూనె, ఐదు లీటర్ల పాలు, 25 కోడి గుడ్లతో పాటు రెండు కేజీల రాగిపిండి, కేజీ అటుకులు, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల ఖర్జూరం, 250 గ్రాముల చిక్కీ ప్రతి నెలా ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్లు కే కోటేశ్వరి, సుభాషిణి, సుప్రజ, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**దగదర్తిలో...**

దగదర్తి మండలం ఉలవపాళ్ల మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ, టేక్‌హోం రేషన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సర్పంచ్ కోవూరు రజని, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణులు, బాలింతలకు పోషకాహారం కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు సుబ్బరత్నమ్మ, ఎం. వసంతమ్మ, ఎం. నిర్మల, డీ నిర్మల, జే రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల : చేజర్ల-2 అంగన్‌వాడీ కేంద్రంలో మండల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి బుధవారం గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పుల్లయ్య యాదవ్, హెచ్‌ఎం సుభాషిణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సీహెచ్ సురేఖ, వై సుబ్బరత్నమ్మ, ఎస్‌కే రసూల్, మస్తాన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంగం: సంగం వెలుగు కార్యాలయంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహశీల్దారు నాగరాజు, ఎంఈఓ జానకీరాం, మల్లయ్య, డాక్టర్ శ్రీనివాసులరెడ్డి బాలింతలు, గర్భవతులకు టేక్ హోం రేషన్‌ను అందజేశారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలోని 1, 2, 4 అంగన్‌వాడీ కేంద్రాలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ, టేక్ హోంరేషన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

కలిగిరి: కలిగిరిలోని ఎంపీడీఓ కార్యాలయంలో గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్‌వీ కళాధర్‌రావు, ఈఓపీఆర్డీ వెలుగోటి మధు, ఎంఈఓ సురేష్, ఏపీఓ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వింజమూరు (ఉదయగిరి): గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఈ నెల నుంచి ఇంటివద్దకే పౌష్టికాహారం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఎంపీడీఓ రాజేష్‌బాబు తెలిపారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో బుధవారం టేక్ హోం రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీడీపీఓ పద్మజాకుమారి మాట్లాడుతూ ఈ నెల 1-7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, సర్పంచ్ నల్లగొండ సుజన, చిన్నపిల్లల వైద్యుడు అవినాష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సుజాత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి: గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తల ద్వారా ఇంటికే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లు పంపిణీ చేస్తుందని జెడ్పీటీసీ మోది రామాంజనేయులు, జెడ్పీకో-ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్ పేర్కొన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో బుధవారం ప్రభుత్వం అందజేసిన వైఎస్సార్ కిట్లను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ లావణ్య, ఎంపీడీఓ మల్లికార్జునరావు, సూపర్‌వైజర్ షానూ తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరు: స్థానిక స్త్రీశక్తి భవనంలో గర్భిణులు, బాలింతలకు బుధవారం పౌష్టికాహార కిట్‌లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ సాయిప్రసాద్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు ఇంటి వద్దనే వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కార్యక్రమం పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యనమల సుబ్బమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజరు తేజస్విని, ఎంఈఓ వెంగయ్య, పంచాయతీ కార్యదర్శులు నజిముల్లా, మురళి తదితరులు పాల్గొన్నారు.

వరికుంటపాడు: మండలంలోని గర్భిణులు, బాలింతలకు టేక్ హోం రేషన్ కిట్లను స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఐడీసీఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆంధ్రా బాలగురవారెడ్డి మాట్లాడుతూ గతంలో గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే కార్యకర్తలు వండి పెట్టేవారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 11 రకాల వస్తువులను వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌ల ద్వారా ఇండ్లకే అందిస్తున్నదన్నారు. తహసీల్దార్ సయ్యద్ ఇక్బాల్, సర్పంచ్ కె.దిలీప్‌కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కళావతి, ఏపీఎం వైనా రూత్, ఆరోగ్య సిబ్బంది సుశీలమ్మ, అక్బర్‌బాషా పాల్గొన్నారు.



ఏఎస్‌పేట: టేక్‌హోం రేషన్ అందజేస్తున్న దృశ్యం



కలిగిరిలో కిట్లను అందిస్తున్న అధికారులు



దుత్తలూరు: వైఎస్సార్ పోషణ్ కిట్‌లు పంపిణీ


# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మహాసభలు

కావలి: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నెల 21, 22 తేదీల్లో ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర మహాసభలు జరుగుతుందని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ కావలి ప్రెసిడెంట్ ఎస్ శివకుమార్ చెప్పారు. ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో అసోసియేషన్ సమావేశం జరిగింది. రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్ర మహాసభలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రాజు, వైస్ ప్రెసిడెంట్ దీక్షితులు, ఉమాశంకర్, వీరయ్య, అశోక్, మహిళా కార్యదర్శులు ప్రశాంతి, మమత, ప్రమీల, మెర్సీ, రత్నం, శ్రీలత, సచివాలయ ఉద్యోగులు అరుణ్, ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, శాంతి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ వేలం ప్రకటన**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, అనుమసముద్రంపేట మండలం, రాజవోలు గ్రామ పంచాయితీలోని రాజవోలు చెరువు(PWD) నందు చేప పిల్లలు వేసి పెంచి పట్టుకొను హక్కుపై 1433 ఫసలి కాలమునకు బహిరంగ వేలం తే 10-8-2023 దిన ఉదయం గం. 11.00 లకు రాజవోలు గ్రామ సచివాలయ కార్యాలయం నందు నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనేవారు డిపాజిట్ రూ. 15,000/-లు చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చును. షరతులకు లోబడి వేలంపాట నిర్వహించబడును. ఇతర వివరములకు కార్యాలయ పనిదినములలో పంచాయితీ కార్యదర్శిని సంప్రదించి తెలుసుకొనగలరు.

ఇట్లు: భరత్, పంచాయితీ కార్యదర్శి, రాజవోలు సెల్: 89197 39941



ఉత్తర క్రియలు

అజరామరమైన కీర్తి ప్రతిష్ఠల్ని, ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని అణువణువునా నింపుకున్న మహోన్నత వ్యక్తి, మాకు ప్రేమానురాగాలు పంచిన అమృతమూర్తి శ్రీ ముప్పల వెంకటనారాయణ గారు తేది 14-07-2023న శుక్రవారం స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని వేడుకుంటూ...

భార్య : ముప్పల సత్యవతి, హైకోర్టు న్యాయవాది

కుమారులు - కోడళ్ళు

ముప్పల వెంకటసునీల్, SWE - గౌతమి, SWE

ముప్పల రవీంద్ర - హిమబిందు

హైకోర్టు న్యాయవాది - హైకోర్టు న్యాయవాది

కుమార్తెలు - అల్లుళ్ళు

డా॥ ముప్పల వసుధ - డా॥ సింగంశెట్టి కళ్యాణ్‌కుమార్

డా॥ సల్లా సుజన - డా॥ సల్లా చేతన్‌కుమార్

స్వర్గీయ శ్రీ ముప్పల వెంకట నారాయుడు గారు B.A, B.L.,

హైకోర్టు న్యాయవాది

టిడిపి సీనియర్ నాయకులు, కావలి

మరణం : 14-07-2023

పెద్దకర్మ : తేది. 03-08-2023 గురువారం ఉ॥ 10.00 గం॥లకు కావలి దేవి థియేటర్ రోడ్‌లోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.